
సంగెం: మత్తడిపడుతున్న సంగెం చెరువు


చెన్నారావుపేట : నీట మునిగిన పొలాలు


నెక్కొండ: మత్తడిపోస్తున్న పెద్దకొర్పోలు ఊర చెరువు


వర్ధన్నపేట: ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరువాగు


గిర్మాజీపేట: లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎంపీ కావ్య, కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి

# దంచికొట్టిన వాన

- పొంగిన వాగులు.. రాకపోకలకు అంతరాయం
- మత్తడి దుంకుతున్న 408 చెరువులు
- నీట మునిగిన పంటలు
- జిల్లాలో ఒకేరోజు 1963 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదు
- పర్వతగిరిలో అత్యధికంగా 294.8, నెక్కొండలో 246.4 మిల్లీమీటర్లు
- పలు రూట్లలో నిలిచిన రాకపోకలు

వరంగల్, సెప్టెంబర్ 1 (నమస్తే తెలంగాణ): అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షం జిల్లాను అతలాకుతలం చేసింది. గ్రామాలు, కాలనీలను ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరద చేరింది. బాధితులు పునరావాస కేంద్రాలకు చేరారు. చెరువులు మత్తడి దుంకుతున్నాయి. వాగులు, ఒర్రెలు పొంగి ప్రవహిస్తున్నాయి. కాజ్‌వేలు, వంతెనల మీదుగా వరద ప్రవహిస్తుండటంతో పలు రూట్లలో రాకపోకలు నిలిచాయి. రహదారులు కోతకు గురయ్యాయి. కుండపోత వర్షంతో జన జీవనం స్తంభించింది. జిల్లాలో 1,963 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది. సగటున 151 మిల్లీమీటర్లు కురిసింది. పర్వతగిరి, నెక్కొండ మండలాల్లో అత్యధికంగా పర్వతగిరిలో 294.8, నెక్కొండలో 246.4 మిల్లీమీటర్లు నమోదైంది. చెన్నారావుపేటలో 196.2, రాయపర్తిలో 192, వర్ధన్నపేటలో 185.8, వరంగల్‌లో 120, గీసుగొండలో 105.4, దుగ్గొండిలో 106.4, నల్లబెల్లిలో 82.2, నర్సంపేటలో 114.8, ఖానాపురంలో 112.2, సంగెంలో 112.2, ఖిలావరంగల్‌లో 94 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

జిల్లాలో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు వాన దంచికొట్టింది. నర్సంపేట నుంచి నెక్కొండ, మహబూబాబాద్, కొత్తగూడ వంటి ప్రధాన రూట్లలో రాకపోకలు స్తంభించాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ప్రయాణీకులతో బయల్దేరిన ఆర్టీసీ బస్సు శనివారం రాత్రి 10గంటలకు మార్గమధ్యలోని నెక్కొండ మండలం వెంకటాపురం వద్ద రెండు లోలెవల్ కాజ్‌వేల నడుమ చిక్కుకుంది. రెండు వైపులా బస్సు దాటే అవకాశం లేకపోవటంతో ఆదివారం ఉదయం అధికారులు ప్రత్యేకంగా ఒక లారీ ద్వారా బస్సులో ఉన్న 45 మంది ప్రయాణీకులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. నెక్కొండలో భోజనం సమకూర్చి ప్రత్యేక బస్సు ద్వారీ వీరిని వరంగల్ నగరానికి పంపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా, కలెక్టర్ సత్యశారద నెక్కొండ పోలీసు స్టేషన్ నుంచి ఈ సహాయక చర్యలను పర్యవేక్షించారు.


వర్ధన్నపేట: కొత్తపల్లి శివారులో నీట మునిగిన పంట పొలాలు

### ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఒకరు మృతిచెందగా, ఇద్దరు గాయపడ్డారు. దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద నీటిలో ఆదివారం ఉదయం స్థానికులు వృద్ధురాలు కొండ్రు సమ్మక్క మృతదేహాన్ని గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. సమీపంలోని మందపల్లికి చెందిన ఈమె కల్వర్టులో పడి చనిపోయి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. రాయపర్తి మండలం కాట్రపల్లిలలో ఆదివారం ఇంటి గోడ కూలి మీద పడి ఇద్దరు గాయపడ్డారు. కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, మేయర్ సుధారాణి వరంగల్ నగరంలో ముంపునకు గురై నీటిలో ఉన్న వివిధ కాలనీలు సందర్శించి సహాయక చర్యలను పరిశీలించారు. నీటమునిగిన కాలనీల ప్రజలకు ప్రత్యేకంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్ 18004253434, సెల్ నంబర్ 9154252936ను సంప్రదించాలని సూచించారు. డీఆర్ఎఫ్ బృందాలు, రెస్క్యూ టీములు, బోట్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వరంగల్ నగరంలోని పలు కాలనీల్లోకి నీరు చేరటం, వరద ప్రవాహంతో రహదారులపై రాకపోకలకు బ్రేక్‌పడింది. అండర్‌బ్రిడ్జి వద్ద స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

### అలుగుపోస్తున్న చెరువులు

ఖానాపురం మండలం పాకాల సరస్సు ఈ ఏడాది మరోసారి అలుగుపోస్తోంది. జిల్లాలో 816 చెరువులు ఉండగా వీటిలో 408 నిండి అలుగు పోస్తున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు. 353 చెరువుల్లోకి 75 నుంచి 100 శాతం, 39 చెరువుల్లోకి 50 నుంచి 75 శాతం, 3 చెరువుల్లోకి 25శాతం నీరు చేరిందని సమాచారం అందినట్లు తెలిపారు. వరద ఉధృతితో చెన్నారావుపేట మండలం అమీనాబాద్, కోనాపురంలోని నాలుగు చెరువులకు, నెక్కొండ మండల కేంద్రంలోని పెద్దచెరువు, రాయపర్తి మండల కేంద్రంలోని రామచంద్రుడిచెరువు మత్తడి వద్ద, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని కోనారెడ్డి చెరువుకు బుంగలు పడినట్లు అధికారుల దృష్టికి వచ్చింది.


గిర్మాజీపేట: లోతట్టు ప్రాంత ప్రజలతో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు


నెక్కొండలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ సత్యశారద, సీపీ అంబర్‌కిశోర్ ఝా


పర్వతగిరి : సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించిన జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, ఎంపీడీవో శంకర్‌నాయక్



ఖిలావరంగల్: శివనగర్‌లో ఇండ్లలోకి చేరిన వరద నీరు


కరీమాబాద్: ఖమ్మం రోడ్డులో పారుతున్న వాన నీరు


చెన్నారావుపేట : మురుగుకాల్వలు శుభ్రం చేసుకుంటున్న గ్రామస్తులు


వరంగల్‌లోని సాయిగణేశ్ కాలనీలో ఇళ్ల మధ్య వరదనీరు


వరంగల్ చౌరస్తా: అండర్ బ్రిడ్జి కింద నీటిలో చిక్కుకున్న కారు


నర్సంపేట రూరల్: గురిజాల కాజ్‌వే పైనుంచి పారుతున్న వరద


నర్సంపేట రూరల్: మత్తడిపోస్తున్న మాధన్నపేట పెద్ద చెరువు


నగరంలోని ఎస్సార్‌నగర్ కాలనీలో..


గిర్మాజీపేట: వృద్ధురాలిని తరలిస్తున్న సీఐ తుమ్మ గోపి


గిర్మాజీపేట: ఫుడ్ ప్యాకెట్లను అందిస్తున్న జవాన్ శ్రీను


ఖిలావరంగల్: శివనగర్‌లో బైక్‌ను తాడుతో బయటకు లాగుతున్న స్థానికులు


చెన్నారావుపేట : వర్షపు నీటిని ఎత్తి పోస్తున్న మహిళ


కరీమాబాద్: సారాశికుంటలో ఇండ్లలోకి చేరిన వాన నీరు


ఖిలావరంగల్: ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సువర్ణ


కాశీబుగ్గ: గర్భిణిని తరలిస్తున్న సీఐ రాఘవేందర్, ఎస్సై శ్రీకాంత్


వర్ధన్నపేట: తహసీల్దార్ ఆఫీస్ ఎదుట వరద


వర్ధన్నపేట: వరదను పరిశీలిస్తున్న అధికారులు


దుగ్గొండి: ఆరు మోరీలవాగును పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో


పోచమ్మమైదాన్ : ఎల్‌బీ నగర్‌లో..


నర్సంపేట: ఎన్టీఆర్ నగర్‌ను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సీఐ రమణమూర్తి

జన్మదిన శుభాకాంక్షలు
జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం
గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు..
Swaragam Haridhar Kumar Cell: 9912410241
SS NANDA CONSTRUCTIONS
We Construct Private Residential & Commercial Building
# 11-2-45/1, Opp: Water Tank, Labour Colony, Warangal


కరీమాబాద్: ఉర్సు చెరువులో 15కిలోల చేపతో మత్స్యకారుడు


సంగెం: నార్లవాయి వద్ద వరదకు కొట్టుకుపోయిన డైవర్షన్‌రోడ్డు


రాయపర్తి: రామచంద్రుని చెరువు గండిని పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు


నల్లబెల్లి: రంగాయచెర్వు మత్తడి


నల్లబెల్లి: మేడెపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై వర్షాలకు కూలిన చెట్లను జేసీబీతో తొలగింపు


రాయపర్తి: మైలారంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, అధికారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

BUSINESS OFFER
★చాలా పెద్ద చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు సువర్ణావకాశం. అతి తక్కువ పెట్టుబడితో ప్రతి నెల అత్యధికంగా సంపాదించుకునే సువర్ణావకాశం. సంప్ర: సెల్: 9502940056.
NTW-326315

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

## వరదలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

### సహాయక చర్యలతో బయటపడ్డ ప్రయాణికులు

నెక్కొండ, సెప్టెంబర్ 1: మండలంలో వెంకటాపురం–తోపనపల్లి మధ్య రెండు లోలెవల్ కాజ్‌వేల నడుమ ఆర్టీసీ బస్సు చిక్కుకోవడంతో ప్రయాణీకులు రాత్రంతా అక్కడే ఉన్నారు. సోమవారం ఉదయం అధికారులు సురక్షితంగా తరలించారు. వరంగల్ నుంచి మహబూబాబాద్‌కు రాత్రి ఏడు గంటలకు బయల్దేరిన ఆర్టీసీ బస్సు మండలంలోని వెంకటాపురం–తోపనపల్లి మధ్య వరద నీటితో ప్రవహిస్తున్న లోలెవల్ కాజ్‌ను దాటింది. మరో లోలెవల్ కాజ్‌వేను దాటే ప్రయత్నంలో వరద నీటి ఉధృతి పెరిగింది. దీంతో డ్రైవర్ బస్సును వెనక్కితీసి రోడ్డుపై నిలిపాడు. రెండు కల్వర్టుల నడుమ 200 మీటర్ల దూరం ఉంటుంది. బస్సులో 45 మంది ఉన్నారు. వారు రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపారు. సమాచారాన్ని అధికార యంత్రాంగానికి పోలీసులు చేరవేశారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, సీఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రెవెన్యూ, పోలీసు యంత్రాంగం చేరుకున్నారు. రైల్వేవిభాగానికి చెందిన సిమెంట్ పట్టాల లోడుతో కూడిన లారీలను తెప్పించారు. బస్సులోని ప్రయాణికులను లారీల్లో కూర్చోబెట్టి లోలెవల్ కాజ్‌వే పైకి వెనక్కి తీసుకువచ్చారు. అక్కడి నుంచి వెంకటాపురం ప్రాథమిక పాఠశాలకు తరలించారు. ప్రయాణికులకు గ్రామస్తుల సహకారంతో తాగునీరు, టీ అందించారు. పాఠశాలలో తాత్కాలిక శిబిరాన్ని కలెక్టర్ సత్యశారదాదేవి సందర్శించి ప్రయాణికులను పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు బలగాలతో వచ్చారు. నెక్కొండ సమీపంలో రోడ్డుపై వరద నీటి ఉధృతితో వెంకటాపురం వెళ్లేందుకు రాకపోకలు నిలిచిపోగా పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వారిని నెక్కొండకు తరలించాలని సూచించారు. నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి, పోలీస్ కమీషన్ అంబర్ కిశోర్ ఝా, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తాజా పరిస్థితిని సమీక్షించారు. నెక్కొండలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో వారికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భోజనం సమకూర్చారు. వరంగల్ నుంచి మరో ఆర్టీసీ బస్సును నెక్కొండకు తెప్పించి జిల్లా కేంద్రానికి తరలించారు.


నెక్కొండ: జిల్లా కేంద్రానికి ప్రయాణికులకు తరలించేందుకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు

## రంగాయచెరువు ప్రాజెక్ట్ పేరుతో ఎమ్మెల్యే కుట్ర

- బాధిత గ్రామాల రైతుల ఆవేదన
- మూడు గ్రామాల్లో దొంతి దిష్టిబొమ్మల దహనం



ఎమ్మెల్యే దొంతి దిష్టిబొమ్మకు మూడుచెక్కలపల్లి శవయాత్ర, కొండాపూర్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గిరిజన రైతులు

నల్లబెల్లి, సెప్టెంబర్ 1: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంగాయచెరువు ప్రాజెక్ట్ పేరుతో రీడిజైనింగ్ కుట్ర చేస్తున్నారని మండలంలోని ఏజెన్సీ గ్రామాల గిరిజన రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల జరిగిన చొక్కారావు దేవాదుల ప్రాజెక్ట్ సమీక్ష సమావేశంలో ఒక టీఎంసీ నీటి సామర్థ్యంతో నిర్మించేందుకు రంగాయచెర్వు ప్రాజెక్ట్‌కు రేవంత్ సర్కార్ అనుమతులు ఇచ్చి పాత ఎలికేషన్ ప్రకారం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దొంతి లేవనెత్తిన విషయం విధితమే. ఈ మేరకు ఎమ్మెల్యే ఈ ప్రాంత గిరిజన రైతుల అభ్యున్నతికి వ్యతిరేకంగా చేపట్టడంపై మండలంలోని ఏజెన్సీ గ్రామాల రైతులు నిరసనలు తెలుపుతున్నారు. తాజాగా మండలంలోని మూడుచెక్కలపల్లి, కొండాపూర్, ఎర్రచెర్వుతండా గిరిజన రైతులు దొంతి దిష్టిబొమ్మలను ఆదివారం శవయాత్రలు నిర్వహించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాతముత్తాల నుంచి పోడు సాగుపై జీవిస్తున్న తమకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే దొంతి గతంలోనే రంగాయచెరువు–ఎర్రాయిచెరువును కలిపి ప్రాజెక్ట్ నిర్మింపజేసి ఏడు గ్రామాలను ముంచనున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రంగాయచెర్వు రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రక్రియను తాము ఐక్యంగా అడ్డుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని, లేదంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.


బొడ్రాయికి పూజలు చేస్తున్న నన్నపునేని

### కోటలో ఘనంగా పోచమ్మ బోనాలు

ఖిలావరంగల్, సెప్టెంబర్ 1: ఓరుగల్లు కోటలో శ్రావణ మాసం చివరి ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు స్థానికులు బోనాలతో ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించారు. తొలిసారిగా పొట్టేళ్లతో పలార బండి కట్టి పురవీధుల్లో ఊరేగించారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ రాత్రి పడమరకోటలో పోచమ్మతల్లిని దర్శించుకున్నారు. బొడ్రాయికి పూజలు చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దిండిగాల సోమేశ్వర్, కొత్తపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

### గూళ్ల అశోక్‌కు ఘన నివాళి

నర్సంపేట, సెప్టెంబర్ 1: సీనియర్ న్యాయవాది, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గూళ్ల అశోక్ కుమార్ ప్రథమ వర్ధంతి ఆదివారం నర్సంపేట పట్టణంలో నిర్వహించారు. నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు అశోక్‌కుమార్ చిత్రపటం వద్ద పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహరాములు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, సీనియర్ న్యాయవాదులు మాధవరావు, పుట్టపాక రవి, పవన్, నాయకులు రమేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

### కరాటేలో విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, సెప్టెంబర్ 1: నర్సంపేటకు చెందిన షిటో ఖాన్ జపాన్ కరాటే డూ ఇండియా హంబు సంస్థ విద్యార్థులు కాజీపేటలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బహుమతులు గెలుచుకున్నారు. కటాస్‌లో తపస్వీ, మనీషా, శివప్రసాద్, రాంచరణ్ బంగారు, అభిజ్ఞ వెండి పతకాలను గెల్చుకున్నారు. ఆయా విద్యార్థులను ఇన్‌స్ట్రక్చర్ రచ్చ శ్రీను, భవానీ అభినందించారు.

### గోడ కూలిన గాయపడిన క్షతగాత్రులకు
## కాట్రపల్లి గ్రామస్తుల సాయం

రాయపర్తి, సెప్టెంబర్ 1: కాట్రపల్లి గ్రామస్తులను ప్రజలు ప్రశంసిస్తున్నారు. భారీ వర్షాలకు గ్రామానికి చెందిన ముప్పిడి సోమయ్య ఇంటి గోడ ఆదివారం ఒక్కసారిగా కూలింది. ఇంట్లో ఉన్న సమ్మయ్య, యాకూబ్‌పాషాపై పడగా తీవ్రంగా గాయాలయ్యాయి. 108కు సమాచారం ఇవ్వగా అంబులెన్స్ చింతలచెరువు అలుగు పోస్తుండగా అక్కడే నిలిచింది. దీంతో గ్రామానికి చెందిన మొర్రి రాజేందర్, పెంతల రాజు, గిరుక సురేశ్, మహ్మద్ నాజర్, బోనగిరి ఉప్పలయ్యతోపాటు పలువురు క్షతగాత్రులను స్టెచర్లపై మత్తడి నీటిలో నుంచి మోసుకెళ్లి 108 వాహనంలోకి చేరారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.


క్షతగాత్రుడిని స్టెచర్‌పై చింతలచెరువు మత్తడి నీటిని దాటిస్తున్న గ్రామస్తులు

### హాస్టల్ విద్యార్థుల తరలింపు

కరీమాబాద్, సెప్టెంబర్ 1: భారీ వర్షంతో ఆదివారం నగరంలోని రంగశాయిపేటలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో వరదనీరు చేరింది. దీంతో కళాశాలను సందర్శించిన కలెక్టర్ సత్యశారదాదేవి, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కావ్య విద్యార్థులను హసన్‌పర్తిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ గుండు చందన, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

### విద్యుత్ షాక్‌తో ఒకరి మృతి

గీసుగొండ, సెప్టెంబర్ 1: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన ఘటన గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో ఆదివారం జరిగింది. సీఐ బాబులాల్ తెలిపిన వివరాల ప్రకారం.. దుగ్గొండి మండలం రెబల్లెకు చెందిన బత్తుల అజయ్(40) ఆదివారం వర్షంలో విద్యుత్ వైరు సరిచేస్తుండగా షాక్‌కు గురువయ్యాడు. దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందాడు మృతుడి తండ్రి జనయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ఆశ్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

గీసుగొండ, సెప్టెంబర్ 1: ఆర్య వైశ్య మహా సభ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల ఇన్‌చార్జి అశోక్‌కుమార్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ కీర్తినగర్ కాలనీలో కన్యకా పరమేశ్వర్ ఆలయంలో ఆయన్ను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.